## నేడు శ్రీ మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంవిఆర్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 30**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా నేడు అనగా జులై ఒకటవ తేదీన ఉదయం 10గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. జులై 1వ తేదీన ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు హాజరుకావాలని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## వర్షానికి ఛిద్రమైన టంగుల గొంది రోడ్డు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన టంగుల గొంది రోడ్డు గురువారం కురిసిన వర్షానికి చిధ్రమైంది.ఈ రోడ్డు నిర్మించి ఎంతో కాలం కాలేదని, అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల అడ్డదిడ్డంగా రోడ్డు పనులు పూర్తి చేశారని, దీంతో వర్షం వస్తే రోడ్లు కోతకు గురి అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చిద్రమైన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ముగిసిన బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ -24వేడుకలు

### విజేతలకు బహుమతులు అందజేసిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్






**విశాఖ తూర్పు పెన్ పవర్ జూన్ 30**

విశాఖ లో ఎంవీపీ ఎరీనా లో జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక జిల్లా ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు..ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన ఇజేతలకు అయన బహుమతులు అందజేశారు. ఈ ఛాంపియన్ షిప్ లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. క్రీడాకా రులను ప్రొత్సహించేలా జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్ ను నిర్వహిస్తున్న జిల్లా షటిల్ బ్యాడ్మిం టన్ అసోసియేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమం లో సీఈఓ ఏపీబీఏ, పల్లా శ్రీనివాసరావు , కార్యదర్శి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అరకు కాఫీని ప్రశంసించిన ప్రధాని మోదీ







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 30**

అరకు కాఫీని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఆదివారం జరిగిన మన్ కి బాత్ 111వ ఎపిసోడ్ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోడీ అరకు కాఫీ గురించి మాట్లాడారు. దేశంలోని అనేక ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని,అందులో అరకు కాఫీకి మరింత డిమాండ్ తో పాటు మంచి ఆదరణ, గుర్తింపు ఉన్నాయని తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో లక్షన్నర మందికి పైగా గిరిజనులు కాఫీ పంట పండిస్తున్నారని తెలిపిన ప్రధాన మంత్రి అరకు కాఫీకి మంచి సువాసన,రుచి ఉన్నాయని,గతంలో విశాఖపట్నం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి అరకు కాఫీ రుచి చూసిన విషయం గుర్తు చేశారు.ఎన్నో గ్లోబల్ అవార్డులు పొందిన అరకు కాఫీ డిల్లీ జి 20 సమ్మిట్ లోనూ ప్రాచుర్యం పొందిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ ప్రధాన మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అరకు కాపీ రైతులకు ప్రభుత్వం గుర్తించట్లేదు

### *నరేంద్ర మోడీ మాన్‌కి బాత్‌లో అరకు కాపీ గురించి ప్రశంసించడం విడ్డురకరం..*




**అరకులోయ పెన్ పవర్ 30**

విశాఖ ఏజెన్సీ అల్లూరి జిల్లా అరకు కాపీ అద్భుతంగా ఉందని మన్ కీ బాత్ లో ప్రశంసలు గుప్పించిన నారేంద్ర మోడీ రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వలేదని ఆల్ ఇండియా కాఫీ రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గెమ్మెలి చిన్నబాబు అన్నారు గెమ్మెలి మాట్లాడుతూ, అరకు కాపీ పండిస్తున్న కాపి రైతులకు 2018 నుండి సుమారు 60 కోట్లు బకాయి ఉన్న విషయం కోసం గుర్తు చేయలేదని రైతులు అనేక ఇబ్బందులు పడి పండిస్తున్న ఆర్గానిక్ కాఫీ మిర్యాలు దళారుల చేతులలో మోసపోతున్నారని. ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న కాపి రైతుల కు దళారుల చేతిలో మోసపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సిల్వర్, కాఫీ మొక్కలు రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు.ఐటీడీఏ పరిధిలో సుమారు రెండు లక్ష ముప్పై వేల మంది కాపీ మిరియాలు పంటను రైతులు సాగు చేస్తున్నారని, ప్రధాన పంటగా ఆదాయం పొందుతున్నారని, ఆదివాసుల ఆర్థిక ఆర్థిక స్థితిగతులు మెరుగు పడుతున్నాయిని కాపీ రైతులు ప్రమాదవసత్తు కాఫీ తోటలో విష జంతువుల బారినపడి చనిపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ లేదని కాపీ తోట వేసవిలో తోట కాలిపోయిన రైతులకు ఆదుకునే పరిస్థితి కనిపించడం లేదని, కాఫీ మిర్యాలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని కేవలం కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఉండడం బాధాకరం ఇప్పటికైనా కాపీ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర ప్రకటించాలని.కాపీ మిర్యాలు శుద్ధి చేయుటకు ప్రాజెక్టులు మంజూరు చేసి ఆదివాసి గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కాపీ మిర్యాలు రైతులకు ఆదాయం వచ్చే విధంగా గిట్టుబాటు ధరలు కోసం ప్రభుత్వానికి వత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాపీ రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గెమ్మెలి చినబాబు (సుంకరమెట్ట సర్పంచ్ )చిట్టం గురు మూర్తి, పాంగి నాని బాబు, గుత్తుం బుజ్జి బాబు డిమాండ్ చేశారు.

## "స్థానిక" ప్రజా ప్రతినిధులతో "పెన్షన్" పంపిణీ...!

### *అంతా విధిగా పాల్గొనాలని- వైసీపీ ఎంపీపీ బడుగు రమేష్*

**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 30**

పెన్షన్ ల కంపెనీలో కూటమి శ్రేణులంతా విధిగా పాల్గొని, టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం యొక్క ప్రాబల్యాన్ని చాటి చెప్పాలంటూ ఒకవైపు అధికార కుటమి నేతలు ప్రకటించిన నేపథ్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగానే నిర్వహించాలంటూ వైసీపీ ఎంపీపీ బడుగు రమేష్ బాబు ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంసమయింది. మండలంలో జూలై 1 నుండి సచివాలయ ఉద్యోగులచే పెన్షన్ల పంపిణీకి ఇప్పటికే ఎంపీడీవో లాలం సీతయ్య నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాడినందున మండలంలో కూడా కూటమి నేతలు ఈ పంపిణీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఇదే సమయంలో మండలంలో వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీపీ, జడ్పిటిసిలు ,మాత్రమే అధికంగా ఉన్న నేపథ్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనే పెన్షన్ ల పంపిణీ నిర్వహించాలని ఎంపీపీ రమేష్ కోరడంతో పాటు, ఈ పంపిణీలో సర్పంచులు ఎంపీటీసీలు విధిగా పాల్గొనాలని పిలుపునివ్వడం ఆసక్తిగా మారింది. కాగా కూటమి వైసీపీ నేతల ఉనికి కై సాగుతున్న ఈ పోరు ఒక ఇంత అధికారులకు తలనొప్పిగా మారనుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో పెన్షన్ల పంపిణీలో ఎన్నెన్ని విచిత్రాలు జరుగుతాయో? వేచి చూడాల్సిందే.




## టైపిస్టు ప్రతిభా భారతి సేవలు ప్రశంసనీయం

### ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్





**విశాఖపట్టణం, పెన్ పవర్ జూన్ 30**

సమాచార పౌర సంబం ధాల శాఖలో పని చేసిన టైపిస్టు జి. ప్రతిభా భారతి సేవలు ప్రశంసనీయమని ఆ శాఖ సంయుక్త సంచాల కులు వి. మణిరామ్ అన్నారు. అంకితభావంతో పని చేశారని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు. పని వేళలతో సంబం ధం లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు సేవలందిం చారని, ఎన్నో ముఖ్య సంఘటనల్లో కీలకం గా వ్యవహ రించారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు అన్నివిధా లుగా సహాయ, సహకారాలందిస్తూ మంచి పనితీరు కనబరిచారని అన్నారు. ఇటు అధికారులతో, అటు పాత్రికేయులతో సత్సంబంధాలు కొనసాగించారని, అందిరికీ తలలో నాలుకలా వ్యవహరించారని కొనియా డారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 28 సంవత్సరాల పాటు సేవలిందించి ఆదివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా స్థానిక సమాచార పౌర సంబంధా ల కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహిం చారు. జోన్ -1లో పని చేస్తున్న ఉన్నతాధికారులు, కింది స్థాయి సిబ్బంది కార్యక్రమానికి హాజరై ప్రతిభా భారతి అందించిన సేవలను కొనియాడారు.అనంతరం దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.


## గిరిజనలు గ్రామాలు జీవన విధానంపై ఫోటో గ్రాఫి పై సద్దస్సు




**విశాఖ సిటీ, పెన్ పవర్, జూన్ 30**

వాల్తేర్ ఫోటోగ్రఫీక్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ కెమెరా దినోత్సవం పురస్కరించుకొని 28,29,30 వ తేదీలలో మండలా లలో పర్యటించి లంబసింగ్, తాజంగి కొత్తపల్లి జల పాతలు అరకువాలీ లో గిరిజనలు గ్రామాలు, జీవన విధానం పై ఫోటోగ్రాఫి పై సద్దస్సు ఏర్పాటు చేసి నేచర్, స్టిల్ లైఫ్, ల్యాండ్ స్కేప్ పై ఫోటోగ్రాఫర్ల కు అవగాహన కల్పించి ఫోటోలు తీయ్యటం జరిగింది. క్లబ్ కార్యదర్శి, సీనియర్ ఫోటోజర్నలిస్ట్, యం.వి. శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో జరిగిన ఈ సదస్సు లో కోర్లపాటి సరస్వతి రావు స్టిల్ లైఫ్, నేచర్ పై ప్రసంగిం చారు, కొండా జాశ్వ మాట్లాడుతు ఏ. ఆర్. పి. ఎస్. హానర్ గురించి వివరించారు,వేణుగోపాల్ రావు మాట్లా డుతూ ఆర్ట్ ఫోటోగ్రాఫి లో గుర్తింపు రావాలంటే ఇలాం టి సదస్సులు జరగాలని, ఎంతోమంది ఫోటోగ్రా ఫర్లు నైపుణ్యం సంపాదిస్తారని, వాల్తేర్ ఫోటోగ్రఫీక్ సొసైటీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సదస్సులో వి వి రామరాజు, రమేష్ చంద్ర బోస్, డి వి రమణ, పల్లా శ్రీనివాస్, మురుగేష్ అయోధ్య, సాయిరాం, ఎస్ శ్రీనివాస్ రావు సన్నీ, కె యం కె రమేష్, గిరీష్, రాము పాల్గొన్నారు. సదస్సు పాల్గొన్న సభ్యులకు శ్రీనివాస్ రెడ్డి, సరస్వతి రావు సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు.







# నూతన చట్టాలపై ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ అవగాహన కార్యక్రమం





**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 30**

జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి నూతన చట్టాలపై ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం ఎస్పీ కె.వి.మురళీకృష్ణ నిర్వహించారు. రేపు అనగా జూలై ఒకటో తేదీ నుండి అమలులోకి వచ్చే నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి న్యాయ నిపుణులతో దఫదఫాలగా ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్)2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత(బి ఎన్ ఎస్ ఎస్)2023, భారతీయ సాక్ష్య అధినియం (బి ఎస్ ఏ)2023 చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే, ఇవి ఐపీసీ, సీఆర్పీసీ మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో అమల్లోకి రానున్నాయి. నూతన చట్టాలను భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి, రూపొందించడం జరిగింది. ఈ నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి న్యాయ నిపుణులతో దఫదఫాలుగా ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నూతన చట్టాలు రేపటి నుండి జులై 1వ తేదీ నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో ఈ రోజు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పూర్తి అవగాహన తోపాటు ప్రజలకు వీటి గురించి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో ఎస్పీ మరియు 10వ ఏ.డి.జె కోర్టు, అనకాపల్లి అడిషనల్ పి.పి. వడ్డాది వెంకటరావు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనకాపల్లి జిల్లా పోలీసులకు నూతన చట్టాలును వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రేపటినుండి నూతన చట్టాలు అమలు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, కానిస్టేబుల్ నుండి అందరు అధికారులు చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యాలని, కేసుల దర్యాప్తు చట్ట పరిధిలో జరపాలని, భారతీయ నాగరిక సురక్ష సంహితలో పొందుపరచబడిన నియమాలను పాటిస్తూ, సాక్షాధారాలను సేకరించి దర్యాప్తు పూర్తి చేసినచో నిందితులకు శిక్షలు తప్పక పడతాయని, వీటిలో ఏమైనా అనుమానాలు లేదా సందేహాలు ఉంటే నేరుగా తనని సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ లక్ష్మణ మూర్తి, ఎస్సైలు రఘువర్మ, రామారావు సబ్ డివిజన్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్.హెచ్.ఓలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెచ్.సీలు మరియు పీసీలు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## ముందస్తుగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ముందస్తుగానే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జులై ఒకటో తారీఖున ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు జన్మదినం పురస్కరించుకొని ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్నందుకు పత్రికా ముఖంగా హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

## మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అభినందించిన డాక్టర్ వంపురి గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 30**

మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పాడేరు విచ్చేసినందున అరకు పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు,పాడేరు ఇన్చార్జ్ డాక్టర్ వంపురి గంగులయ్య ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నందోలి మురళీకృష్ణ, సీసాల భూపాల్, మజ్జి నగేష్ కుమార్, సిహెచ్ అనిల్ కుమార్, సంతోష్, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ జిసిసి ఉద్యోగికి ఘన సన్మానం!

### పదవి విరమణ అనంతరం జిసిసి ఉద్యోగాల జీవితాలు దయానియం

**కొయ్యూరు పెన్ పవర్ జూన్30**

ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ అనివార్యమని దీనికి చింతించాల్సిన అవసరం లేదని, అయితే పదవి విరమణ అనంతరం ఆనందంగా గడిపితే, ఒక్క జిసిసి ఉద్యోగులు మాత్రం దయనీయమైన జీవితం గడపాల్సి ఉంటుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జూన్ 30తో ఉద్యోగ విరమణ పొందిన కొయ్యూరు జిపి సీఎం సొసైటీ జూనియర్ అసిస్టెంట్ మోకా రామకృష్ణను ఆదివారం జిసిసి మేనేజర్ ఎస్ .విజయ్ కుమార్, అకౌంటెంట్ జి మల్లేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ సుగునాదం, కార్యాలయ సిబ్బంది, పలువురు సేల్స్ మేన్లు, డీలర్లు సాలు వాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ... నేడు వృద్ధులకు కూడా నెలకు నాలుగు వేలు పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తుందని, కానీ జీసీసీలో పనిచేసే విరమణ పొందిన ఉద్యోగులకు కేవలం రూ 3000 వరకు మాత్రమే మంజూరు చేయడం విచారకరమన్నారు. జిసిసి ఉద్యోగులకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు, రాయితీలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాగా జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ విధి నిర్వహణలో తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగానూ మెలిగారని, అతని శేష జీవితంలో కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత రామకృష్ణ మాట్లాడుతూ... కష్టసుఖాలను సమానంగా తీసుకొని విధులు నిర్వహించానని, ఉద్యోగులకు అంకితభావం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత రామకృష్ణ కుటుంబ సభ్యులు కూడా పాల్గొని జ్ఞాపికలు అందించారు.



## టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు బైక్ మాయం!

### గతంలో బైక్ దగ్ధం...

### ఆ నిందితులు దొరక్క ముందే ఈ దొంగతనం



**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 30**

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబుకు చెందిన ఏపీ 39 ఎన్ పి 0101 నెంబరు గల బజాజ్ పల్సర్ బ్లాక్ అండ్ రెడ్ కలర్ బైక్ శనివారం రాత్రి మాయమయ్యింది. రాత్రి 9 గంటల సమయంలో కొయ్యూరు గ్రామంలో బయట పనిమీద వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి, ఇంటి ఆవరణలో పార్క్ చేసి, ఇంట్లోకి వెళ్లి మరల గంట తరువాత వచ్చి చూసేసరికి బైకు కనిపించలేదని దొరబాబు తెలిపారు. చుట్టుపక్కల వెతికిన కాన రాలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆదివారం కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు వివరించాడు. ఇదిలా ఉండగా గతంలో రెండు సంవత్సరాల క్రితం దొరబాబు కు చెందిన బైకును గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. అప్పట్లో పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే ఆ నిందితులు ఇంకా పట్టుబడక ముందే మరలా అదే దొరబాబు కు చెందిన బైక్ మాయమవడం స్థానికంగా చర్చనీయం అయ్యింది.

## అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 30**

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం, ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు. అదివారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# షటిల్ బ్యాడ్మింటన్‌లో చిచ్చరపిడుగులు

### విజేతలుగా నిలిచిన రూట్స్ అకాడమి క్రీడాకారులు




**ఎన్ఏడి, పెన్ పవర్, జూన్ 30**

విశాఖ ఎంవీపీ ఎరీనాలో జూన్ 27 నుండి 30 వరకు జరిగిన జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక జిల్లా ఛాంపియన్షిప్ క్రీడలు ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గం వంశీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను అభినందించి విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. ఈ ఛాంపియన్ షిప్ లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర ఛాంపియన్షిప్లో పాల్గొననున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్పు నిర్వహించిన జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. వేపగుంట, పోర్లుపాలెం దగ్గర ఉన్న రూట్స్ బ్యాడ్మింటన్ అకాడమీ నుండి నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ కోచ్ కే రవిబాబు, అసిస్టెంట్ కోచ్ రాజేష్, సాయిల ఆధ్వర్యంలో అండర్ 11,13,17,19 బాల, బాలికల సింగిల్స్, డబుల్స్ ఈవెంట్లలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ అకాడమీకి సంభందించి అండర్11 బాలుర డబుల్స్ ఈవెంట్లో తిరుమల ఆరుష్ వర్మ, సాత్విన్ ఇషాన్ పోకల రన్నరప్ గా నిలవగా ఇతర ఈవెంట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సంధర్భంగా రూట్స్ అకాడమీ కోచ్, మరియు తల్లిదండ్రులు క్రీడాకారులను అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.

## బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ -24 ముగింపు వేడుకలు

### విజేతలకు బహుమతులు అందజేసిన దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ







**విశాఖ సిటీ,పెన్ పవర్, జూలై 30**


విశాఖ లో ఎం.వీ.పీ ఎరీనా లో జిల్లా షటిల్ బ్యాడ్మిం టన్ అసోసియేషన్ వార్షిక జిల్లా ఛాంపియన్షిప్ ముగిం పు వేడుకలో ఆది వారం ఎమ్మెల్యే, దక్షిణ నియోజక వర్గం వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్లో గెలుపొందిన ఇజేతల కు వంశీ బహుమతులు అందజేశారు ఈ ఛాం పియన్ షిప్ లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర ఛాంపి యన్షిప్లో పాల్గొననున్నారు. క్రీడాకారులను ప్రొత్సహిం చేలా జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్ ను నిర్వహిస్తున్న జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వాహకుల ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం లో సీఈఓ ఏపీబీఏ, పల్లా శ్రీనివాసరా వు, కార్యదర్శిఎస్ బి.ఎ.వి.డి. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పౌరాణిక నాటకాలకు చేయూత అవ్వండి

### -రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వండి

### - బాదంగీర్ సాయి అందిస్తున్న కళా దీప్తిని కాపాడండి





**విశాఖ తూర్పు పెన్ పవర్ జూన్ 30**

ప్రతి ఒక్కరూ పౌరాణిక నాటకాలకు చేయూత కావాలని కళాభారతి అధ్యక్షులు,ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్టు చైర్మన్ ఎం.ఎస్.ఎన్. రాజు ఆకాంక్షించారు.శ్రీ భానోదయ నాట్యమండలి ( సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి పద్మశ్రీ సురభి బాబ్జి కళా ప్రాంగణంలో భక్త ప్రహ్లాద నాటకం ప్రదర్శించారు. రంగశాయి నాటక సంఘం బాదంగీర్ సాయి కళాభారతి యాజమాన్యం సహకారంతో రంగసాయి మీడియా ఏర్పాటు చేసిన రెండవ రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వాలన్నారు. బాదంగీర్ సాయి అందిస్తున్న కళా దీప్తిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భాదంగీర్ సాయి మాట్లాడుతూ ప్రేక్షకులు, పోషకులు,ప్రోత్సాహకులే రాజ పోషకులు గా నాటక రంగం మనుగడ సాగించాలని ఆశించారు. ప్రత్యేక అతిథులుగా కళాభారతి కార్యదర్శి రాంబాబు, ట్రస్టీలు మల్లికా మనోజ్, రామ్గోపాల్, ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఏజీ ఎం డి.నాగ రాజా రావు, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఎం.వీ. సుబ్రమణ్యం,సినీ దర్శకులు అకిరి సురేష్, రంగస్థల నటులు వర్రే నాంచారయ్య, సినీ రచయిత రవి బ్రహ్మ, రిటైర్డ్ ఏడిజే డాక్టర్ పీజే సుధాకర్, నటులు నిర్మాత డాక్టర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రలూ... పాత్రధారులుజ

హిరణ్యకస్యపుడు : మధుసూదన్ రావు, హిరణ్యాశుడు : జయరాం,

మహావిష్ణువు : హరిణి, మహాలక్ష్మి : వీణ, నారదుడు : భానూజ

లీలావతి : శ్రీదేవి దేవేంద్రుడు : నాగబాబు సచీదేవి : జ్యోతి

అష్టదిక్పాలకులు : యోగేష్, పూర్ణేశ్, సన్నీ, గోపి, గాంచలు ఇద్దరు చండా మార్కుడు : జయరాం, కరాలుడు : మాధవ రావు,మొద్దు : వినోద్, రంభాదులు : ఉషా, సాయి, హాసిని, రవలి.శుక్రాచార్యుడు : భాను ప్రసాద్ ప్రహ్లాదుడు 1 : భవ్యన్ష్, ప్రహ్లాదుడు 2 : టెన్ని

ప్రహ్లాదుడు 3 :భానూజ పాములొల్లు :హాసిని, వినోద్, రవలి, ఉషా,సాయి, ఉత్తరాంధ్ర కళాకారులు డేవిడ్ రాజు, శివజ్యోతి, కుమారి తదితర కళాకారులు పాల్గొన్నారు.

# మాజీ వి.సి ప్రసాద్ రెడ్డి నుండి మమ్మల్ని రక్షించండి

## ప్రసాద్ రెడ్డి అరాచకాలుతో మేము తీవ్రంగా నష్ట పోయాం -కూటమి ప్రభుత్వం మాకు న్యాయం చేయండి





**విశాఖ సిటీ పెన్ పవర్ జూన్ 30**

ఆంధ్ర విశ్వ విద్యాల యం వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి మా బాధలను కనీసం పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవ హరించడంతో మేమంతా లక్షలాది రూపాయాలు నష్టపోయామని, తమను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని అభ్యుధయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ నాయకురాలు కె, దేవకీదేవి డిమాండ్ చేశారు. ఆదివారం ఏయూలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లా డుతూ కరోనాకు ముందు ఏ.యూ గ్రౌండ్స్ లో డ్వాక్రా బజార్ ఏర్పాటు చేసేకునేందుకు అప్పటి వై.సీ.పీ నేత లను కలసి అనుమతులు తీసుకోవడంతో పాటు ఎనిమిది లక్షల రూపాయాలు వెచ్చించి ఆయా స్థలాన్ని చదును చేసుకుని స్టాల్స్ ఏర్పాటు చేశామని, ఆ తర్వాత కరోనా రావడంతో మేమంతా తీవ్రంగా నష్ట పోయామన్నారు.ఇదే సమయంలో స్టాల్స్‌లోని 50 లక్ష ల రూపాయాల విలువైన సామాగ్రిని వీ.సీ ప్రసా ద్‌రెడ్డి అండతో కొంత మంది వాటిని తరలించుకు పోయారని, ఇప్పుడు అడుగుతుంటే కనీసం ఆయా విషయంపై సమాధానం చెప్పకపోవడమే కాకుండా, కనీసం వీ.సీ ప్రసాదరెడ్డి మమ్మల్ని కనీసం కలవనీయకుం డా చేశార ని ఆరోపించారు.మమ్మల్ని చిన్న చూపు చూసి దగ్గరకు రనియ్యలేదని ఇప్పటికైనా మాకు జరిగిన అన్యాయం పై న్యాయం చేయడంతో పాటు, ఆయా 50 లక్షల విలువైన సామాగ్రి తిరిగి అప్పగించాలని బాధితులం తా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భారీగా సంఘం సభ్యులు పాల్గొన్నా రు.

# విశాఖ హుక్కు పరిరక్షణకై రాష్ట్రంలో తెలుగుదేశం కు పట్టాభిషేకం



**గాజువాక పెన్ పవర్, జూన్ 30**

రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు నాయకత్వం లో టి ఎన్ టి యు సి నాయకుడు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికలలో కార్మిక వర్గాన్ని ఎన్డీఏ పార్టీ ల అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేసే విధంగా కృషి చేసినందుకు టి ఎన్ టి యు సి నాయకులకు రామ్మోహన్ నాయుడు అభినందించారు. గత మూడు సంవత్సరాల నుంచి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమ విశేషాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సంప్రదించి స్టీల్ ప్లాంట్స్ ను ప్రభుత్వం రంగంలో కొనసాగే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్లాంటును %జి% సెయిల్ విలీనం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే నారా చంద్రబాబునాయు నాయకత్వంలో ఏర్పడబోవు సంకీర్ణ ప్రభుత్వంలో కార్మిక సంక్షేమానికి కృషి చేస్తానని అని హామీ ఇచ్చారు. సంఘటిత,అసంఘటిత కార్మిక హక్కుల కోసం నేను ఎల్లవేళలా కార్మిక పక్షాన ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, శ్రీకాకుళం పార్లమెంటు అధ్యక్షులు గాడు నారాయణ గారు, అడుసు మళ్ళీ దీప్తి, నవీన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# "భీమవరం "వద్ద సిఐ ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 30**

భీమరవం -కృష్ణదేవిపేట రహదారి లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు ఆదివారం ఈ రూట్ లో లైసెన్స్ లేకుండా వాహనాల్లో ప్రయాణించే పలువురిని సిఐ వెంక టరమణ, రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా ప్రయాణం చేసిన, అలాంటి వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయటం తప్పదని సిఐ హెచ్చరిక చేశారు. ఆటోలు అదనంగా ప్రయాణికులతో తిప్పరాధన్నారు. తొలి హెచ్చరిక గా పలువురిని రికార్డులు పరిశీలించి వదిలిపెట్టారు. మరో సారి ఇదే పరిస్థితి లో ప్రయాణిస్తే కేసు తప్పదని సిఐ వేంకటరమణ తెలిపారు.

# గ్యాస్ లీక్ ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ బోండా జగన్





**గాజువాక పెన్ పవర్, జూన్ 30**

జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వాసిత కాలనీ వడ్లపూడి లో నివాసం ఉంటున్న కర్రి నూకరాజు కుటుంబం తో సహా నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం నూకరాజు భార్య వంట చేస్తున్న సమయంలో గ్యాస్ లీక్ అయ్యి ఒక్కసారి గా మంటలు వ్యాపించాయి దీనితో కుటుంబ సభ్యులు బయటకు వచ్చే అవకాశం లేక లోపల ఉండిపోయారు, స్థానికులు వెనక ఉన్న కిటికీ తొలగించి వారిని బయటకు తీశారు.ఇంటి నిండా వ్యాపిస్తున్న మంటలు స్థానికులు అదుపు చేసారు. అయితే వారి జీవనోపాధి దోహదపడుతున్న మైక్ సెట్, సౌండ్ బాక్సు అగ్ని కి ఆహుతి అయిపోవటం తో రోదించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ రెవిన్యూ, విద్యుత్ అధికారులు కి సమాచారం అందించారు. బాధితులుని పరామర్శించి తనవంతు గా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# డ్రైవర్ అలీకి సత్కారం, జిల్లా అధికారులు సిబ్బంది మన్ననలు

## 42 సంవత్సరాల సేవల అనంతరం విశ్రాంతి





**విశాఖ సిటీ, పెన్ పవర్,జూన్ 30**

సమాచార పౌర సంబంధాలకార్యాలయం,ఉప కార్యనిర్వాహక సమా చార ఇంజనీరింగ్ కార్యాలయ పరిధిలో సుదీర్ఘ కాలం పని చేసి జిల్లాల పునర్విభజన సమయంలో అనకాప ల్లి బదిలీ పై వెళ్లిపోయిన డ్రైవర్ ఎస్.కె. అలీ 42 ఏళ్ల సేవల అనంతరం ఆదివారం పదవీ విరమణ చేశారు. గౌరవ సూచకంగా విశాఖపట్టణం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. జోన్ -1లో పని చేస్తున్న ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో భాగస్వా మ్యమై అలీని దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించా రు. జ్ఞాపికలు బహుకరించారు. సమాచార శాఖలో ఆయన అందించిన సేవలను అధికారులు, సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయనగరం సహాయ సంచాలకు లు డి. రమేష్, విశాఖపట్టణం డీఐపీఆర్వో ఎస్.వి. రమణ, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఎ. బాబ్జి, విశ్రాంత ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ పి. వెంకట ప్పారావు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీ ర్ సీహెచ్. మల్లికార్జునరావు, సమాచార పౌర సంబం ధాల శాఖ డివిజనల్ పీఆర్వోలు డి. నారాయణరావు, జి. రవికుమార్, సహాయ సమాచార ఇంజనీర్ సీహెచ్. బాలాజీ, ఏవీఎస్ కె. వెంకటరావు, పార్వతీపురం డివిజ నల్ పీఆర్వో ఐ. శ్రీనివాసరావు, విశ్రాంత డివిజనల్ పీఆర్వో డి. సాయిబాబా, విశాఖపట్టణం ఆర్జేడీ, డీడీ, డీఐపీఆర్వో కార్యాలయాల సిబ్బంది, ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, జోన్-1 పరిధిలోని ఆయా జిల్లాల అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శివశంకర్ ఫిట్నెస్ ఫ్రీక్స్ తృతీయ వార్షికోత్సవం





**గాజువాక పెన్ పవర్, జూన్ 30**

జింక్ మైదానంలో ఫిట్నెస్ జోన్లో అంతర్జాతీయ బాడీబిల్డర్ శివశంకర్ ఆధ్వర్యంలో శివశంకర్ ఫిట్నెస్ ఫ్రీక్స్ నిర్వహించిన తృతీయ వార్షికోత్సవములు ఘనంగా జరిగాయి అధిక సంఖ్యలో ఫిట్నెస్ ప్రియులు పాల్గొని ఫిట్నెస్, ఏరోబిక్స్, ఫ్లెక్సీబిల్టీ మొదలగు వ్యాయామాలు ప్రదర్శించి వారి అనుభవాలు తెలిపారు. నిర్వాహకులు శివశంకర్ మాట్లాడుతూ పాల్గొన్న విద్యార్థుల ఆసక్తిని కొనియాడి శివశంకర్ ఫిట్నెస్ ఫ్రీక్స్ భవితకు ఆదర్శమన్నారు, ఫిట్నెస్ రంగానికి ఉచిత సేవలు కొనసాగుతాయన్నారు. విచ్చేసిన ముఖ్య అతిథులు ఇండియన్ టీం కోచ్ డా . రాజరావు మాట్లాడుతూ గురువులు ఆరోగ్యమే ఆస్తిగా ఇస్తారని అభ్యసించిన వ్యాయామాలను కొనసాగించాలన్నారు. మరో ముఖ్య అతిథి జాతీయ బాడీబిల్డర్ రమణాచారి మాట్లాడుతూ అనేకరకాల వ్యాయామాలు అభ్యసించడానికి శివశంకర్ ఫిట్నెస్ ఫ్రీక్స్ ఆర్గనైజషన్ మంచి వేదికని సంస్థను, సభ్యులను కొనియాడారు వ్యాయామాలతో ఆహార పద్ధతులు పాటించడం ముఖ్యమన్నారు. సభ్యులు లాయర్ విజయ్ , సురేఖ , అప్పారావు , భీంనాయుడు , లుక్మాన్ , నాగేష్ గారు,భవాని ప్రసన్న మాజీ క్రీడా కారుడు గిన్ని శివారెడ్డి, పిట్ట అప్పలరెడ్డి, దల్లి శ్రీనివాసరెడ్డి, అది రెడ్డి బాలు, రంగా తదితరులు పాల్గొన్నారు. ఎస్ ఎస్ ఫిట్నెస్ ఫ్రీక్ సునీల్ బాడీబిల్డింగ్ బంగిమలు ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఫిట్నెస్ ప్రియులకు, మాజీ క్రీడాకారులకు ముఖ్య అతిథులు ప్రసంసా బహుమతులు ప్రదానం చేసారు.

## యలమంచిలి ప్రసాద్ ఆధ్వర్యంలో..

# కూటమి నాయకులతో సమన్వయ సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ బొమ్మిడి రమణ



**ఎన్ఏడి, పెన్ పవర్, జూన్ 30**

పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదేశానుసారం 90వ వార్డ్ లోని ఏపీఎస్ఈబీ కాలనీ, జీవీఎంసీ 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ కార్యాలయం నందు వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్ ఆధ్వర్యంలో సచివలయాల సిబ్బంది మరియు ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జోన్ 8 ఏపీడిఓ శ్రీరామ్ తో పాటు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొమ్మిడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు ప్రతి తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు రేపు ఉదయం జరగబోయే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ కార్యదర్శి కేకే, విశాఖ పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యదర్శులు గొట్టిపాటి సురేష్, ఎగినాటి శ్రీనివాస్ చౌదరి, బీజేపీ నాయకులు జ్యోతి, కె సత్యనారాయణ, సురేష్, జనసేన అధ్యక్షులు దొడ్డి జగన్, నాయకులు జగ్గారావు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# "రెజ్లింగ్"లో కొయ్యూరు అకాడమీకి "మూడు పతకాలు"



**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 30**

రెజ్లింగ్ లో పాడేరు ఐటీడీఏ పరిధిలోని కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీ కి మూడు పతకాలు వరించాయి. పిడి అంబటి నూకరాజు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. జూన్ 28 29 తేదీల్లో తమిళనాడులోని మిట్టూరు లో నిర్వహించిన అండర్ 23 సౌత్ జోన్ నేషనల్ లెవెల్ రెజ్లింగ్ పోటీల్లో కొయ్యూరు అకాడమీకి చెందిన పాలిక బుజ్జి బాబు 55 కిలోల ఫ్రీ స్టైల్ విభాగంలోనూ, మద్దూరి రమణ 55 కిలోల విభాగంలోనూ, గంధం అశోక్ 63 కిలోల విభాగంలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంజ్ పథకాలను సాధించారు. కాగా విజేతలను శిక్షకుడు అంబటి నూకరాజును కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1 హెచ్ఎం ఎస్ బి వి మూర్తి , పలువురు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

# అపూర్వం పూర్వ విద్యుల కలయిక




**విశాఖ సిటీ, పెన్ పవర్, జూన్ 30**

జీ.వీ.ఎం.సీ పరిధి 58 వ వార్డు శ్రీహరిపురం స్కూల్లో విద్యను అభ్యసిం చిన పూర్వ విద్యార్థులు ఆదివారంపూర్వ విద్యార్థులు కలవడం జరిగింది. ఈ కలయికతో ఒక పండగ వాతావ రణం ఏర్పడింది. నగర వైసీపీ ప్రధాన కార్యదర్శి సరగ డం పత్నిరావు నేతృత్వం లో 1986-87 సంవత్సరం శ్రీహరిపురం జీ వీ.ఎం.సీ ప్రాథమిక పాఠశాలలో చదువు కున్న పూర్వ విద్యార్థు లందరూ సరగడం పత్నిరావు కోరిక పై వీరందరూ కలిసి పత్నీరావు నివాసంలో కేకు లు కట్ చేసి అందరూ పంచుకొని కేరింతలు కొడుతూ ఒకరి నొకరు పలకరిం చుకుంటూవారి యోగ క్షేమాలను తెలు సుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వీరిలో కోలాటి రామకృష్ణ సమ్మిడి తాతాజీ సీరం అప్ప లరాజు వడ్డాది దుర్గాప్రసాద్ షేక్ కాశీం కామేష్ ధర్మాల గోపిరెడ్డి, ధర్మా ల శోభా రెడ్డి,నూకరాజు కామాడ నూక రాజు చింత కాయల సురేష్ చిప్పల సత్యానందం పోతు రాజు పడాల రాజు,పడాలని సూర్యనారాయణ ప్రసాదు, టెక్కంరాజు కోయిలాడ శ్రీను పోలేటి సత్యనారా యణ పాత స్నేహితులందరూ కలిసి ఆనందం వ్యక్తం చేశారు.

# 13వ వార్డులో అనధికార నిర్మాణం

## చోద్యం చూస్తున్న ప్లానింగ్ సిబ్బంది, నిర్మాణానికి సహకరిస్తున్న అధికారులు

**విశాఖ తూర్పు పెన్ పవర్ జూన్ 30**



విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డు సచివాలయం 8 పరిధి ఎర్ని దుర్గా నగర్ ప్రధాన రహదారి అనుకుని నిబంధ నలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టారు. సచివాలయానికి కూతవేటు దూరంలో నిర్మాణం జరుగుతున్నా నిర్మాణ పనులు ఆ నిలుపుదల చేసేందుకు ఒకరి మీద ఒకరు వంతులు వేసుకుం టూ తూతూ మంత్రంగా హెచ్చ రించి నిర్మాణ పనిముట్లను తీసుకుని వెళ్లి పనులను ఆపించమని చెప్తున్నారు. ఇవేమీ పట్టని నిర్మాణదారులు వారి పని కానిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా సిబ్బంది చర్యలు చేపట్టవుపో వడంపై విమర్శలు వినిపిస్తున్నా యి. నిర్మాణానికి సమీపంలో హై వోల్టేజ్ విద్యుత్ తీగలు ఉండటం ప్రమాదపు అంచులలో నిర్మాణం చేపట్టడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జీవీఎంసీ ఖజానాకు గండి కొడుతూ నాయకులు జేబులు నింపుకుంటున్నారని ప్రజల అనుకొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రమాద స్థాయి నిర్మాణాలపై చర్యలు చేపట్టకపోతే జరిగే నష్టానికి అధికారులు బాధ్యత వహిస్తారా అని ప్రజలు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణదరునిపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి ఘన స్వాగతం

కొమరోలు మండలంలోని తాటిచర్ల పంచాయతీలో
పర్యటించిన ముత్తుముల అశోక్ రెడ్డి
మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్
ఆధ్వర్యంలో ఘన స్వాగతం
బైక్ ర్యాలీ లో పాల్గొన్న ముత్తుముల అశోక్ రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు నూతన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం కొమరోలు మండలంలోని తాటిచర్ల పంచాయతీలో పర్యటించారు. శాసనసభ్యులు గాఎన్నికైన ముత్తుముల అశోక రెడ్డి కొమరోలు మండలంలో ఆదివారం తొలిసారిగా పర్యటించారు .ఆ సందర్భంగా ఆయనకు కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తాటిచర్ల మోటు వద్ద ఘన స్వాగతం లభించింది .ఆ సందర్భంగా ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు ముత్తుముల అశోక్ రెడ్డి కి పూల మాలలు, శాలువాలతో సన్మానించి దారి పొడవున పూల వర్షం కురిపించారు .అనంతరం ఆయన గోవింద పల్లె వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. గోవిందపల్లి గ్రామంలో ప్రజలు అశోక్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుగా , మహిళలు హారతులతో ఆహ్వానించారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన చిన్నారులను పరామర్శించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత్సాగర్




**దర్శి, పెన్ పవర్ జూన్ 30:**

ఆదివారం దర్శి మండలం, తూర్పు వీరయపాలెం గ్రామం లో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన ఆ కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ,డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతి చెందిన చిన్నారుల వివరాలు :దర్నాసి విరమణికంఠ (10 సం,,లు) (పొదిలి మండలం - వేలూరు గ్రామం) పులిమి రాఘవ (12సం,,లు) అద్దంకి మండలం - వెలమూరిపాడు) చిన్నారులు తూర్పు వీరయపాలెం లోని అమ్మమ్మ గారి ఇంటికి వచ్చి ఈ సంఘటన జరిగినట్లు దర్శి ఎస్ఐ సుమన్ వివరాలు తెలియజేశారు.

## పింఛన్ల పంపిణీ ఉదయం ఆరు గంటలకే నమోదు కావాలి - డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్

**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఉదయం ఆరు గంటలకే నమోదు కావాలని డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్ అన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియపై మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలను ఆదివారం డీ.ఎల్.పీ.ఓ, ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావుతో కలసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మండలం పరిధిలో గల మోచర్ల, గుడ్లూరు-1, గుళ్లపాళెం సచివాలయాలను తనిఖీచేసి, పింఛన్ల పంపిణీ ఏర్పాట్లపై ఆరాతీసి, రికార్డులను పరిశీలించారు. డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని, ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ నమోదు కావాలని ఆదేశించారు. ముఖ్యంగా తొలిరోజే నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి సంబంధించిన సాంకేతిక పరికరాలను సిబ్బందికి అందించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల నుండి నగదు డ్రా తీసియున్నారా, బయోమెట్రిక్ యంత్రాలు, వాటి యాప్ లు తదితరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పించన్ల పంపిణీ సమయంలో రసీదులు తప్పక ఇవ్వాలన్నారు. అదనపు సిబ్బందికి బయో మెట్రిక్ యంత్ర పరికరం వినియోగంపై శిక్షణ గురించి ఎంపీడీఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కె.వెంకటేశ్వర్లు , సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకో- సమస్య పరిష్కార మార్గాన్ని ఎంచుకో

- తాలిబన్లు ఎవరో ప్రజలకు తెలుసు
- తూనుగుంట్ల సాయిబాబా.

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 30**

తాలిబన్లు ఎవరో వేమూరు నియోజకవర్గ ప్రజలకు తెలుసునని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా అన్నారు.గత శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధి లోని అద్దేపల్లి గ్రామంలో జరిగిన దురదృష్టకర సంఘటన సందర్భంగా వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు శనివారం రాత్రి సంఘటనా స్థలానికి విచ్చేసి అక్కడ ఉన్న ప్రజలను యువతను ఉద్దేశించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పట్ల ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సమావేశానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ జరిగిన దుర్ఘటనకు సంబంధించి సమస్య పరిష్కారానికి ఆలోచించకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. మీరు మాట్లాడిన తాలిబన్లు అనే మాట ఈరోజు గుర్తుకు వచ్చిందా మీకు,గత ఐదు సంవత్సరాలుగా గుర్తుకు రానిది నేడు రావడం ఆశ్చర్యంగా ఉంది. మీరు ప్రశాంతంగా ఉన్న భట్టిప్రోలు గ్రామానికి, ప్రకాశం జిల్లా నుంచి జనాలను తీసుకువచ్చి భట్టిప్రోలులో అలజడు లు సృష్టించాలని మీ యొక్క అభిమతమా, ఇతర ప్రాంతాల నుండి జనాలను తీసుకువచ్చి ఇక్కడ ఏదో చేయాలని




చూస్తే,ఎక్కడి వారెవరు గాజులు తొడుక్కోని లేరు అశోక్ బాబు గారుఇది గుర్తుంచుకోండి.మీ రాజకీయ జీవితంలో ఒక వార్డ్ మెంబర్ గా కూడా గెలవని మీరు నన్ను విమర్శించడం తగదు.నాకు భట్టిప్రోలు గ్రామానికి మండలానికి 40 సంవత్సరాలుగా అవినాభావ సంబంధం ఉంది.మా కుటుంబంలో వార్డు మెంబర్ లుగా, ఉపసర్పంచిగా, సర్పంచ్ గా, ఎంపీటీసీగా,ఎంపీపీగా ప్రజలచే ఎన్నిక కాబడి ప్రజా సేవకు అంకితమైన కుటుంబం మాది,మీలాగా ప్రకాశం జిల్లా కొండేపి ప్రాంతంలో,పల్నాడు ఏరియాలో పైరవీలు దందాలు చేసి ప్రజలను మోసగించిన చరిత్ర మీది,దీనిపై మీ ఎన్నికల సమయంలో ఆ ప్రాంతాల వారే మీపై కరపత్రాలు పంచిన సందర్భాలు కూడా ఉన్నాయి అవి గుర్తించుకోండి.జరిగిన సంఘటన పూర్వాపరాలు పరిశీలించకుండా జనాన్ని ఉద్దేశించి, దీనికంతటకు కారణం తెలుగుదేశం నాయకుడు సాయిబాబానే ప్రజలను రెచ్చగొట్టి ఇటువంటి ఘటనలకు చేశారనటం,ఈ రాత్రికి మనమందరం సాయిబాబా ఇంటికి వెళ్లి తేల్చుకుందాం, మీరంతా వచ్చేందుకు సిద్ధమేనా అని సభలో జనాలను రెచ్చకొట్టే విధంగా మాట్లాడటం సరైన పద్ధతేనా? శాసనసభ్యుడుగా పోటీ చేసిన వ్యక్తి మాట్లాడే విధానం ఇదేనా అని సాయిబాబా అశోక్ బాబును సూటిగా ప్రశ్నించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మను పగలగొట్టిందెవరు ఆలోచించారా?దీనికి ప్రేరేపించింది ఎవరు అనేది ఆలోచించకుండా, విచారించకుండా ఇష్టం వచ్చినట్లు ప్రేలాపన చేయటం సరికాదన్నారు. కొండేపి,పల్నాడు ప్రాంతాల ప్రజలు మీ మాటలు,మీ యొక్క పనులను సహించినప్పటికీ, భట్టిప్రోలు ప్రజలు దగ్గర మీ ఆటలు సాగవన్నారు.గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భ ట్టిప్రోలు గ్రామంలో 9వేల ఓట్లు పోలవగా అందులో తెలుగుదేశం అభ్యర్థి ఆనందబాబుకు 6000 ఓట్లకు పైగా పోల్ కాగా,మీకు మూడు వేల ఓట్లు వచ్చాయి దీనిని బట్టి భట్టిప్రోలు గ్రామంలో మీ పార్టీ పరిస్థితి ఏంటో మీకు అర్థమయ్యే ఉండాలి. కానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఓట్లు రాలవు.మా జండా దిమ్మను మేం పగులగొట్టుకుంటామా? ఇదేమైనా నమ్మశక్యంగా ఉందా. మీరు పబ్లిక్ మీటింగ్లో విలేకరుల ముందు చెప్పిన,రెచ్చకొట్టే వ్యాఖ్యలను భట్టిప్రోలు ప్రజలు నమ్మరన్న విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలన్నారు.ఇటువంటి దురదృష్టకర ఘటనలకు మా పార్టీ ప్రేరేపించదు,అది గ్రహించి ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయవద్దని నా సూచన.ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావులు, రాయన ప్రసాదరావు, జంగం శ్యాంసన్, కంభం సుధీర్,ఆదిన బసవపున్నయ్య, ఇబ్రహీం బేగ్, యార్లగడ్డ పాండురంగారావు, వేల్పురి నాగేశ్వరరావు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గౌతంరాజుకు అభినందనల వెల్లువ

## డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందనపై హర్షం



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ జూన్ 30**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో భాగమైన దోర్నాల మండలంలో గత సంవత్సర కాలం నుండి తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్న ప్రజలకు, డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపిన జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి గౌతం రాజు పనితీరుపై మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.గత వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆదిమూలపు సురేష్ దోర్నాల మండలంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం విఫలం అవడం,ఆ పార్టినాయకులు నామమాత్రంగా ట్యాంకర్లు పెట్టి నీటి దంధా మొదలు పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఆ తర్వాత ఎన్నికలు సమీపించిన సమయంలోను,మండలంలోని పలు గూడాల ,తాండాల,గ్రామీణ ప్రాంత ప్రజలు ,చెంచుగిరిజనులు, నాయకులు చుట్టు తిరిగిన,రోడ్డెక్కి దర్నాలు చేసిన గొంతు తడుపు చర్యలు నామ మాత్రమే.కొత్తప్రభుత్వం కొలువు తీరి కూటమి అధికారంలోకి రావడంతా జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి పాకనాటి గౌతం రాజు తో దోర్నాల మండల ప్రజలు నీటి సమస్య పరిష్కారించాలని గోడు వెళ్ళతీసారు.ఈ సందర్భంగా జనసేనాని గౌతంరాజు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ దృష్టికి తీసుకువెళ్ళడంతొ ,ఆయిన యుద్దప్రాతి పధికన వందకు పైగ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సంభంధిత ఆర్ డబ్ల్యుయస్ అధికారులను ఆదేశించడం జరిగింది.అలాగే దోర్నాల మండలంలో నెలకొన్న తీవ్ర నీటి సమస్య పరిష్కారం కోసం శాశ్విత పరిష్కార మార్గం చేపట్టేందుకు చర్యలు తీసుకుని ప్రణాళిక రూపోందించాలన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల మండలంలో గత సంవత్సరకాలం నుండి తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్న ప్రజానికానికి హామిగా కాకుండా శాశ్విత పరిష్కారం చూపించడంపై మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి గౌతంరాజు ప్రజా సమస్యలపై గతంలో కూడా స్పందించారని,లాభపేక్ష లేకుండా ప్రజలనాడి పట్టిన నాయకుడు గౌతంరాజు ,రియల్ హీరో పవన్ కళ్యాణ్ సహాయంతో పశ్చిమ ప్రకాశంలో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.నల్లమల అటవిప్రాంతంలో భాగమైన వెనుకబడిన ప్రాంతంలోని నీటి సమస్య పరిష్కరింన పవన్ కళ్యాణ్ పై ప్రజలు తమదైన రీతిలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నగరపంచాయతీపరిధిలోని పెన్షన్ల పంపిణీ కి రంగం సిద్ధం

**కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**



నగరపంచాయతీపరిధిలోని అన్ని రకముల పెన్షన్ల పంపిణీ కార్యక్రమము సోమవారం ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయబడు నని గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ఒకటి నుండి 20 వార్డులలో జూలై 1వ తేదిన పెరిగిన పెన్షన్ అమౌంట్ ను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఉదయం 6 గంటల నుండి ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్దారులకు అన్ని రకముల పెన్షన్ లు పంపిణీ చేస్తామని పెన్షన్ అమౌంట్ తో పాటు ముఖ్యమంత్రి పంపిన లెటర్ కూడా వారికి అందించడం జరుగుతుందని కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు జులై 1వ తేది 95% పెన్షన్ ల పంపిణీ పూర్తి చేయవలసి ఉందన్నారు మిగిలి ఉంటే 2 జులైన పంపిణీ చేయవలసి ఉంటుంది ఎవరైనా పెన్షన్దారులు ఇతర ప్రదేశాలకు వెళ్లి ఉంటే వారు కూడా సోమవారం నాడు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో గల ఒకటి నుండి 20 వార్డులలో రేపు పెన్షన్ పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిన్నారు.

# రాళ్లపాడు ప్రాజెక్టు ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు

పనులను పరిశీలించిన ఎంపీడీఓ





**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30**

మండల కేంద్రమైన గుడ్లూరు నుండి రామాయపట్నం వెళ్ళు రాళ్లపాడు ప్రాజెక్టు ప్రధాన పైపులైను మరియు మిట్టపాలెం వైపు వెళ్ళు పైపులైన్ డ్యామేజీ కి గురికావడంతో స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ వాటికి మరమ్మతులను ఆదివారం నిర్వహించారు. గత కొన్ని రోజుల నుండి రాళ్లపాడు ప్రధాన పైపులైన్ గుడ్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద పగిలి నీరు వృధాగా పోతుంది. స్థానిక ప్రజలు సమస్యను సర్పంచ్, పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో, డ్యామేజీ అయిన సంబంధిత పైపు టీ జాయింట్ ను తెప్పించి, పగిలిన చోట మట్టిని తీయించి నూతన టీ-జాయింట్ ను అమర్చారు. రాళ్లపాడు ప్రాజెక్టు నుండి మండలంలోని వివిధ పంచాయతీలకు వెళ్లే ప్రధాన పైపులైను కావడం, అది భారీ పరిమాణంలో ఉండటంతో దానికి సంబంధించిన టీ-జాయింట్ చిక్కక, ఆర్డర్ ఇచ్చి తీసుకురావడానికి కొంచెం ఆలస్యం జరిగిందని, వచ్చిన వెంటనే మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. ఈ పైపులైను పనులను స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు పరిశీలించారు.

# కర్లపాలెం నిర్వాసితుల గృహాలను, రీసర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు.**





**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30:**

రామాయపట్నం పోర్టు పరిధిలోని కర్లపాలెం గ్రామస్తులకు, నిర్మాణ వ్యయం పెరిగినందున, మరలా గృహాలకు రీసర్వే చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామ సర్పంచ్ చాపల రమణయ్య అధ్యక్షతన కర్లపాలెంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింహారావు మాట్లాడుతూ పోర్టు కోసం మత్యకారులు, సర్వస్వం కోల్పోయి, నిరాశ్రయులైన వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రభుత్వ అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో దేశంలో పోర్టులన్నీ ప్రవేటు వ్యక్తులకు అదానీ, అంబానిలకు కట్టబెడుతున్నారని , వారి చేతుల్లోకి వెళ్లిన తరువాత, నిర్వాసితులను, పట్టించు కొనేవారేలేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కావాలంటే పోరాటమే ఏకైక మార్గం అని ఆయన అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శీనయ్య మాట్లాడుతూ కార్లపాలెం నిర్వాసితులకు వేట కోసం, జెట్టి ఏర్పాటు చేయాలని, 18సంవత్స రాలు దాటిన వారందరికీ, 2024 సంవత్సరం ప్రాతిపదికగా నిర్ణయించి, ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 1లో ఉన్న 18.50 సెంట్లు శివాయి భూమికి నష్ట పరిహారం చెల్లించాలని, కరువు భృతి చెల్లించాలని, 14మంది ఆడబిడ్డలకు మంజూరు అయిన ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని, చదువుకున్న వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతల పాటి వెంకటేశ్వర్లు, సురేంద్ర, చాపల మణి, శ్రీను, ఏడుకొండలు, చినరమణయ్య , రాజేంద్ర, మీరయ్య, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ అచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలు





**పెన్ పవర్ పామూరు జూన్ 30**





మండలంలోని బొట్ల గూడూరు పంచాయితీ పరిధిలోని రఘునాథపురం కమ్మవారిపాలెంలో ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే శ్రీ అచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవం భాగంగా 5వ రోజు అచ్చమాంబ తల్లి కూరగాయలతో దే దివ్యమానంగా అలంకరణతో భక్తులకి దర్శనమిచ్చింది .దేవస్థానం నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని . శ్రీ అచ్చమాంబ తల్లికి పొంగళ్ళు, మోకులు, ముడు పులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎద్దుల పందాలతో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాకారులచే కోలన్న కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అడుసుమల్లి నరసింహారావు, అడుసుమల్లి చెంచాయ, దుద్దుకూరి యోగానంద, దుద్దుకూరి చెంచయ్య, దుద్దుకూరి మల్లికార్జున, రావెళ్ల వెంకటరత్నం, అడుసుమల్లి తిరుపతయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.